# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


సంపుటి : 07

సంచిక : 5

ఆశ్వయుజ పౌర్ణమి

October 28, 2023


## నేపథ్యం:

## అనుగ్రహం - శిక్షణ

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ చాపల్యాల విషయం అనుభవముగా ప్రస్తావిస్తూ శ్రీ వెంకయ్య స్వామి మనల్ని మంచి మార్గంలో పట్టు విడవక నడిపించటాన్ని జలగ స్వామిగా ఎలా నడిపిస్తారో సన్నివేశం కూర్చి తెలిపే సత్సంగం - మెట్టు శ్రీనివాసుల రెడ్డి గారు, దమ్మపేట గొర్తి లక్ష్మి గారి సంభాషణలతో. http://saimastersevatrust.org/Speeches/Discussion_onEatingMore_JalagaSwami.mp3 |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

గుకారః ప్రథమో వర్ణో మాయాది గుణభాసకః |

రుకారోస్తి పరం బ్రహ్మ మాయాభ్రాంతి విమోచకమ్||

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 13 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 18 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 19 |
| 5 | సార్ సత్సంగం | 28 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 31 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి






సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

మనలో ఎక్కువ మందిమి కష్టాలు, కోరికలు తీర్చుకునేందుకే భగవంతుణ్ణి, ఆయన ప్రతిరూపమైన మహాత్ములను, సద్గురువులను ఆశ్రయిస్తాము, మ్రొక్కుతుంటాము. ఆయన కూడా మొదట్లో మనల్ని అలాగే అనుగ్రహిస్తుంటారు. కొన్ని కొన్ని సార్లు మన అర్హతకి మించి కూడా ఆయన మనల్ని అనుగ్రహించి మన కష్టాలలో ఆదుకొనడం, కోరికలు తీర్చడం కూడా కద్దు. ఇదంతా ఎందుకు అంటే మన మ్రొక్కుబడులు ఆశించా? ఎంత మాత్రమూ కాదు. మరి ఎందుకు అంటే - **"మన జీవిత సంఘటనలను శాసించగల దైవశక్తి ఒకటున్నదన్న విశ్వాసం మనకు కలిగించాలనీ, తద్వారా నిత్యజీవితంలో వివేకము, వైరాగ్యము కలిగి ధార్మిక జీవితము త్రికరణ శుద్ధిగా మన చేత ఆచరింపజేయాలనే సద్గురుని యొక్క తపనే ఇట్టి లీలకు మూలము. వారు మన నుంచి ఆశించునది అట్టి పవిత్ర జీవిత విధానమే"** అని అవధూత లీల 68వ పేజీలో శ్రీ సుబ్బరామయ్య సార్ చెబుతారు. శ్రీ సాయిలీలామృతంలో శ్రీ మాస్టర్ గారు కూడా **"నా వద్దకు అందరూ మొదట అలానే వస్తారు. కష్టాలు కోరికలు తీరి జీవితంలో స్థాయి చిక్కాక నన్ను అనుసరించి సన్మార్గానికి వస్తారు"** అని బాబా చెప్పిన విషయం వ్రాస్తూనే **"మానవుడు మ్రొక్కులు చెల్లించి తీరాలి"** అని కూడా చెబుతారు. భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారు కూడా మ్రొక్కులు చెల్లించని



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

వారిని తాఖీదులు పంపమంటావా అని హెచ్చరించిన సందర్భాలు ఈ క్రింది పేరాలలో చూస్తాము.

ఆ సద్గురుని అనుగ్రహం వల్లనే మన కష్టాలు తీరాయి అనే విషయం కూడా తెలుసుకోకుండా తామే ఆ ఘనత సాధించాం అనుకునే వారి విషయం ప్రక్కన పెడితే, మిగిలిన భక్తులను ఈ క్రింది రకాలుగా అనుకోవచ్చు:

1. పరిస్థితుల ప్రభావం వలన వెంటనే మ్రొక్కు చెల్లించలేని వాళ్లు లేదా కష్టం తీరిపోయింది గనుక మెల్లిగా మ్రొక్కు తీర్చుకుందాంలే అనుకొని వాయిదా వేసేవాళ్ళు.
2. ఆయా కష్ట పరిస్థితులను దాటించినందుకు వెంటనే మ్రొక్కు చెల్లించుకుని అక్కడితో అయిపోయింది అనుకునేవాళ్లు.
3. అంతటి పెద్ద కష్టాన్ని దాటించినందుకు నియమం ప్రకారం ఆ సద్గురుని దర్శించి కృతజ్ఞత తెలుపుకొని వెళ్లేవాళ్లు.


మొదటి రకానికి ఉదాహరణగా గోనుగుంట రామమ్మ గారి దూడ విషయం చూడవచ్చు. దూడ చనిపోయిందని పశువుల డాక్టర్ అన్నప్పుడు, ఆమె స్వామిని ప్రార్థించి “ఈ దూడ బ్రతికితే దీన్ని నీ ఆశ్రమానికి ఇస్తాను, ఒకరోజు పాలు తెచ్చి తమకు సమర్పిస్తాను” అని మ్రొక్కుకుంది. కానీ ఆమె అలా చేయలేక పోయినప్పుడు శ్రీ స్వామివారు స్వప్నంలో కనిపించి “**అమ్మా**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


**మూడు నెలలు గడిచినా నాకు ఇస్తానన్న పాల మాట మర్చిపోయావే**" అని ఒకసారి, **"దూడ ఖరీదు వెంటనే చెల్లించనందుకు 80 రూపాయలు జరిమానా విధిస్తున్నట్లు"** మరోసారి హెచ్చరించారు. అలాగే ఉడుముల స్వామి రెడ్డి గారి 22 సంవత్సరాల కుమారునికి ఆరోగ్యం సరి చేసినందుకు 116 రూపాయలు హుండీలో సమర్పిస్తామని మ్రొక్కుకుని ఒక సంవత్సరం గడిచినా తీర్చకపోయేసరికి జబ్బు తిరగబెట్టింది. మ్రొక్కు చెల్లించని ఫలితమే ఈ బాధ అని గుర్తించి గొలగమూడి బయలుదేరి ఈ మహత్తర తపోభూమిలో అడుగిడిన మరుక్షణమే ఆ బాధలన్నీ చేత్తో తీసివేసినట్లయింది. అనుకున్న మాట ప్రకారం మ్రొక్కు చెల్లించుకునేటట్టు చేసేందుకే శ్రీ స్వామివారు ఆ విధంగా జబ్బు తిరుగబెట్టించారని గుర్తించి క్షమాపణ చెప్పుకున్నారు. ఇంకా అడపా మాధవి గారు, వీరి భర్త రాంబాబు గారు 2004 లో శ్రీ స్వామి వారి చెంత అనుకున్న ప్రకారం మూడు నిద్రలు చేయకుండానే బెంగుళూరు వెళ్లినందుకు ఆయన భుజంమీద నొప్పి తో అల్లాడిపోతూ, దాదాపు పది రోజులు పైగా యమయాతన పడ్డాక తిరిగి శ్రీ స్వామివారి కృపతోనే ఆ బాధ నుండి విముక్తి పొందారు. మూడు నిద్రలు చేస్తామని చెప్పుకుని చేయలేదు కనుక తమకీ బాధ వచ్చిందని '**సత్యం**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

**ఎప్పుడూ తప్పకూడదని'** శ్రీ స్వామివారు ఈ అనుభవం ద్వారా నేర్పారు అని తెలుసుకున్నారు.

రెండవ రకానికి ఉదాహరణగా ఒక అనికేపల్లి యువకునికి మూత్రంలో వీర్యం పోతుండడం వల్ల శక్తి అంతా కోల్పోయి ఎప్పుడూ నీరసంగా ఉండేవాడు. గొలగమూడి వచ్చి స్వామి సన్నిధిలో వారం ఉండగానే ఆరోగ్యవంతుడైనాడు. దాంతో మ్రొక్కు ప్రకారం స్వామి వారికి టెంకాయ కొట్టేసి ఇంటికి పోయి తన పనిలో తానున్నాడు. మళ్లీ అనారోగ్యం పాలైనాడు. ఇలా రెండు మూడు సార్లు జరిగిన తర్వాత చివరికి అతడు శ్రీ సార్ ని ఆశ్రయిస్తే **"కృతజ్ఞత లేకపోవడం కూడా తప్పే"** అని నీ చేలో గడ్డిమోపు ఎత్తితేనే నన్ను గుర్తుపెట్టుకుంటానన్న నీవు, ఇంతటి అనారోగ్యం నుంచి కాపాడిన శ్రీ స్వామివారిని మరిచిపోతే ఎలా? **"ప్రతిరోజు ఒక అగరుబత్తి వెలిగించి ప్రార్థించమని, ఒక అన్నం ముద్ద అన్ని జీవులలో ఉన్న స్వామికి సమర్పించు"** అని చెబుతారు. అలా చేయగానే అతడు పూర్తి ఆరోగ్యవంతుడు అయినాడు. అలాగే మరో భక్తుని విషయంలో కూడా **"ఏమయ్యా అవసరం తీరేవరకేనా"** అని హెచ్చరిస్తారు. ఒంగోలు పద్మగారి అనుభవంలో ఈ విషయం ప్రస్ఫుటంగా స్వామి సూచిస్తారు. ఒంగోలు పద్మ గారు నడుము నుండి పాదముల వరకు విపరీత నొప్పి తో భాదపడుతూ ఎన్ని వైద్య ప్రయత్నాలకు తగ్గనప్పుడు శ్రీ స్వామి వారి గూర్చి విని



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

గొలగమూడి వస్తారు. స్వామి సన్నిధిలో కొద్దిరోజులకే నయం అయి పోతుంది. కాని స్వామి ఆదేశం ఇచ్చేవరకు సేవించి వెళ్ళమని శ్రీ సుబ్బరామయ్య సార చెబుతారు. పద్మగారి పిల్లలకు సెలవలు రావటంతో స్వామికి మానసికంగా నేను మా ఇంటికి వెళ్లి సెలవలు 15 రోజులు అయిపోయాక మళ్లి వచ్చి సేవిస్తాను. అని చెప్పుకొని ఇంటికి వెళ్లి 15 రోజులు కాదుకదా 40 రోజులు అయిన రారు. స్వామి వారికీ కలలో కనపడి “చెప్పుకున్న రీతి వస్తావా ? లేక తాకిదులు పంపమంటావా ?” అని హెచ్చరిస్తారు. పద్మగారు వచ్చి మరల స్వామి సేవగా ప్రదక్షిణాలు - పారాయణ చేసి స్వామి ఆదేశము అయ్యాక తిరిగి వెళ్లి ఆరోగ్యంగా ఉంటారు. ఈ అనుభవం లో భోధ శ్రీ సార్ ఇలా వివరిస్తారు. మనం కష్టాలలో ఉండి ప్రార్థించినప్పుడు శ్రీ స్వామి వారి తపఃశక్తి తో అడ్డుపెట్టి మన ప్రారబ్ధాన్ని మన సేవ - సాధన తో తొలగించుకోవటానికి వెసులు బాటు కలిగిస్తారు (ఈ రితి శిక్షణ ఇస్తారు). అలా వినియోగించుకో కుంటే మన ప్రారబ్ధమే మనకు బుద్ధి చెబుతుంది. శిక్ష అవుతుంది.


తర్వాత రకానికి ఉదాహరణగా కోవూరు వాస్తవ్యులు బిట్రగుంట వెంకటరామిరెడ్డి భార్య కౌసల్యమ్మ గారి విషయం చూడవచ్చు. స్వామివారు ఆమెకు స్వయంగా కంటి ఆపరేషన్ చేసినట్లు స్వప్న దర్శనమిచ్చి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఎంతోమంది డాక్టర్లకు అలివిగాని కంటిచూపు ప్రసాదించారు. ఆమె కృతజ్ఞతతో శ్రీ స్వామివారిని ఆరు మాసాల పాటు సేవించారు. తర్వాత శ్రీ స్వామివారికి తలనీలాలు సమర్పించాలని అనుకుని కూడా బోడిగుండుతో ఉండడం ఇష్టం లేక తలనీలాలు ఇవ్వలేదు. దాంతో రెండు రోజుల్లో తలంతా కురుపుల మయం అయిపోయింది. చివరికి ఇది తన తప్పుకు శిక్ష అని గుర్తించి స్వామి వారి అభిషేకజలం తలకు పూసేసరికి ఎంత చిత్రంగా కురుపులు వచ్చాయో అంతే చిత్రంగా ఒక్క రోజులో తగ్గిపోయాయి. అలానే ఇంటికి పోవాలని ఆరాటపడుతున్న ఒక భక్తురాలికి వద్దు అని ఎంత చెప్పినా వినకపోయేసరికి ఆమె కాళ్ళకు బొబ్బలు వచ్చాయన్నారు. తరువాత నిజంగా ఆమెకు కాళ్ళ మీద బొబ్బలు వచ్చేసరికి ఆమె తన తప్పు తెలుసుకుని స్వామివారికి చెప్పుకుంటే స్వామి వారు స్వయంగా తమ చేతితో నిమిరి ఆ బొబ్బలు పోగొట్టారు.

పైన చెప్పుకున్న అన్ని రకాల, వివిధ స్థాయిలలో ఉన్న భక్తులకు కూడా స్వామి రక్షణ ఆపదలో ఆదుకోవడమే గాక తప్పు సరిదిద్దుకోమన్న హెచ్చరిక రూపంలో కూడా అందుతుంది అని తెలుసుకోగలం.


మరి మనం మన ప్రస్తుత కష్టాలు, కోరికలు తీరిన తర్వాత ఆయన యొక్క నిరంతర రక్షణ పొందడం ఎలా? మహాత్ముల చరిత్రలో ఎన్నో


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

సంఘటనలు, మన జీవిత అనుభవాల అవగాహన కూడా, మనం ప్రస్తుతం పొందుతున్న కష్టాలన్నీ కూడా మన స్వయంకృత అపరాధాలే అని, ఈ శిక్షలు కూడా మనల్ని మనం సరిదిద్దుకునేందుకు చక్కని శిక్షణ అని తెలుసుకోవచ్చు. మన వల్ల తప్పు జరిగింది అని గ్రహించిన వెంటనే సద్గురునికి క్షమాపణలు చెప్పుకొని మనకు మనమే తగిన శిక్షలు విధించుకుంటే కూడా ఆయన అనుగ్రహానికి పాత్రులమవుతామని ఆయన రక్షణ అడుగడుగునా పొందగలమని దమ్మపేట డి.నాగేశ్వరరావు గారు మొదలైన భక్తుల అనుభవాల్లో (వాళ్ళు ఉండే దాన్ని బట్టి కదయ్యా మనం ఉండేది పుస్తకంలో) చూడవచ్చు. ఈ అనుభవాలకు కారణం నాగేశ్వర రావు మాష్టారికి శ్రీ స్వామి వారికి నిర్ణీత కాలం కాలం రోజూ సమర్పించడం లో గల శ్రద్ధ అని గుర్తించగలము. ఆ శ్రద్ధ - కృతజ్ఞత ననుసరించి శ్రీ స్వామి, వారి ప్రార్థన లేకనే వారిని - వారి కుటుంబాన్ని ఇంటిలోకి జొరబడిన దొంగల బారినుండి ఒక్క పైసా కూడా పోకుండా కాపాడటం, కురవపురం ప్రయాణంలో కృష్ణానది లో వారిని ప్రాణ గండం నుండి రక్షించడం చూడవచ్చు. శ్రద్ధ - కృతజ్ఞత లతో స్వ శిక్షితుడు కాగలిగిన వారికి స్వామి స్మృతిరహిత ప్రసన్నులు అని తెలుపుతాయి ఈ అనుభవాలు.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్     ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

తెలియక తప్పు చేసేవారికి శిక్షలు చిన్నవిగా ఉంటే, తెలిసీ తప్పులు చేసే వారికి పెద్ద శిక్షలు ఖాయమనీ, "చిన్న తప్పైనా తప్పేనని" తెలుసుకోగలం. ఏది తప్పు ఏది ఒప్పు అన్న మీమాంస వచ్చినప్పుడు శ్రీ సార్ వ్రాసిన లెటర్స్ లో మనకి క్లియర్ గైడెన్స్ దొరుకుతుంది. "ఇతరులు నీకు ఏది చేయాలనుకుంటావో అది ఇతరులకు చేయడం, ఏది చేయకూడదనుకుంటావో అది చేయకుండా ఉండడం" ధర్మం అని వేమన గారిని quote చేస్తూ చెబుతారు.


దీనికి ఒక దృష్టాంతం శ్రీ మాష్టరు గారి బోధామృతం గ్రంథంలో లభిస్తుంది. ఒక వ్యక్తి తన గురించి ప్రార్థన చేయమని శ్రీ మాస్టర్ గారిని ఎంతగా ప్రాధేయపడినా శ్రీ మాస్టర్ గారు ఒప్పుకోలేదు. కారణం అడిగిన శ్రీ సుబ్బరామయ్య సార్ తో "**ఎన్ని చేసినా వ్యక్తిలో moral transformation రానప్పుడు మనం చేసే సహాయం అంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. నా దగ్గర ఎంతో మేలు పొందిన ఈ వ్యక్తి తక్కువ కొలపాత్రతో కూలీలకు గింజలు ఇవ్వడం మానాడా? నాసిరకం గింజలు ఇవ్వడం మానేశాడా? ఇతనిలో ఏ మార్పు రాలేదు. మార్పు తెచ్చుకోవాలన్న ఆలోచన లేదు. సాయి లీలామృతం ఇచ్చి పారాయణ చేయమంటే చేయడు. ఈ కేసు సాయినాధులు వారే చూసుకుంటారు**" అని చెప్పారు. శ్రీ సార్ అక్కడ అంటారు. అంటే **"మన కష్టాలు తీర్చుకోవడంలోనూ, సాయికృప పొందడంలోనూ, పారాయణ పర్యవసానంలోనూ మహాత్ములు ఆశించేది వ్యక్తిలో moral transformation. అసలు మనలో ఫలానా దోషాలు**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**ఉన్నాయి అని గుర్తించి వాటిని పోగొట్టుకునేటట్లు ప్రయత్నం చేయడం అన్నమాట. అది లేనప్పుడు వారు చేసే సహాయం అంతా అడవి గాచిన వెన్నెల అవుతుంది. మనలో అట్టి నైతిక పరివర్తన తేవడమే వారి అవతార కార్యం అన్నమాట".**


అందుకే శ్రీ సార్ "చిన్న తప్పు కూడా చేయకుండా ధర్మ మార్గంలో ఎలా జీవించాలి" అని ఆరాటపడుతూ, మొదట శ్రీ స్వామి ఎల్లప్పుడూ మౌనంగా ఉంటారు కనుక మన దోషాలను వేలెత్తి చూపరేమోనని, స్వామివారు సశరీరంగా లేరు కనుక మన దోషాలను చూపి దండించే దిక్కు లేదని భావించారు. కానీ **"1988లో మే నెలలో కొద్ది రోజులు శ్రీ స్వామివారి సమాధికి పూజ చేసే భాగ్యం కలిగినప్పుడు శ్రీ స్వామివారు సర్వకాల సర్వావస్థలయందు మనలను వెన్నంటే ఉంటారని మన దోషాలను వాచా చెప్పే కంటే ఆత్మబోధ ద్వారా నిరంతరం పలుకుతుంటారని మన దోషాలకు వెంటనే శిక్ష కూడా వేస్తారని తెలుసుకున్నాను"** అని అవధూత లీల 231 వ పేజీలో ఘంటాపథంగా చెబుతారు. ఇంకా **"ఆయన అనుక్షణం మన వైపు చూస్తుంటే మనం ఎక్కడో ఆలోచనలలో మునిగిపోవడం ఎంత తప్పో"** అంటారు. శ్రీ సార్ ఈ అనుభవం ద్వారా మనకు వారు ప్రసాదించే ప్రతి జీవిత సంఘటన ద్వారా మనకు శిక్షణ అందించే తాపత్రయములోనే సద్గురువు ఉంటారని, మన జీవిత సంఘటనలు కొన్నింటిని ఇష్టము (కోరిక / ఆశల తోనూ) కొన్నింటిని అఇష్టము (శిక్ష / దాటవేయవలసిన చేదు అనుభవము) గాను భావించక వారిపై దృష్టి నిలిపే నిరంతర ప్రయత్నము


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

చేస్తుంటే "నా జీవితానుభవములన్నీ నీ ప్రసాదములుగా గుర్తింతును గాక" అన్న అనుభవము - శిక్షణ అంది వారి సన్నిధి - సూచన అందగలదు అని తెలుపుతున్నారు.

అందుకే మనం అనవసరపు ఆలోచనలు మాని సాధ్యమైనంత సేపు మహాత్ముల సన్నిధిలో (ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ, వారు నిర్దేశించిన పని, సేవ లేదా - మరే సాధనతో నైనా) ఉండగలిగితే, వారే మన బాధ్యతంతా తీసుకుని మన కష్టాలను పోగొట్టటమే కాకుండా, అనుక్షణం మనల్ని కనిపెడుతూ మన తప్పులను మనకి తెలియజేస్తూ, తగిన (శిక్ష లేదా) జీవిత సంఘటనల ద్వారా శిక్షణ అందిస్తూ ధర్మ మార్గంలో నడిపి, ఒక్కొక్క అడుగు వారి వైపు (కొదవలేని తృప్తి శాంతి పొందే మార్గంలో) నడిపిస్తూ, వారి నిరంతర రక్షణ ప్రసాదిస్తారని తెలుసుకోగలం.

## భక్తుల అనుభవాలు

**బట్టు శ్రీరామకష్ణ అనుభవాలు:**

నేను పోయిన సంవత్సరం వరకు పాత ఇంటిలో ఎన్నో కష్టాలు పడుతుండేవాడిని. శ్రీ సార్, అమ్మగార్ల దయతో ఇల్లు మారిన తర్వాత మొదట్లో కృతజ్ఞతతో రోజూ ప్రదక్షిణలు లేదా ఉదయ హారతి లేదా కనీసం రాత్రి



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

భోజనానికి ముందు రెండు పేజీలు సత్ గ్రంథ పఠనం చేసేవాడిని. కానీ మెల్లిగా కృతజ్ఞత తగ్గి ఆ అలవాటు మానుకున్నాను. దాంతో ఆ పాత ఇంటి సమస్య ఒకటి మళ్ళీ పైకొచ్చి నాకు అశాంతి కలుగజేసింది. ఆ వేదనతో శ్రీ సార్ కి క్షమాపణలు చెప్పుకుని మళ్ళీ ప్రతి రోజూ ఉదయం అరగంట సేపు కాలం సమర్పిస్తానని చెప్పుకోగానే ఎక్కడలేని ధైర్యం, ప్రశాంతత వచ్చేశాయి.

అట్లాగే ఈ క్రొత్త ఇంటికి వచ్చిన మొదట్లో ఒక స్వార్ధపూరితమైన చెడు ఆలోచన రాగానే కంచి శ్రీ చంద్రశేఖరేంద్ర స్వామి ఫోటో లోంచి ఎంత తప్పు అన్నట్లనిపించి వెంటనే చెంపలు వేసుకున్నాను.

నిజానికి పాత ఇంటిలో నాకు సమస్యలు మొదలవడానికి నా స్వార్ధపూరిత అసత్య దోషమే కారణం అని ఆలస్యంగా తెలుసుకున్నాను.

**గతంలో శ్రీ సార్, స్వామి అనుగ్రహించిన శిక్ష-శిక్షణలు క్లుప్తంగా:**


- 500 రూపాయల కళ్ళజోడు కి 5000 రూపాయల బిల్లు ఆఫీసులో సబ్మిట్ చేయడం. దానివల్ల కళ్ళు తిరగడం మొదలయ్యేసరికి స్వామివారికి క్షమాపణ చెప్పుకొని ఆ 5000 స్వామివారి హుండీలో వేయగానే కళ్ళు తిరగడం ఆగిపోవడం జరిగింది.
- నగేష్ కి ఒప్పుకున్న డేట్ ప్రకారం స్వామి లీలలు టైప్ చేయకుండా ఆలస్యం చేసేసరికి నా స్వప్నంలో నాకు సగం మీసం లేకుండా నా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ముఖం నాకు రెండు సార్లు అద్దంలో చూపడం ద్వారా హెచ్చరించడంతో వెంటనే ఆ టైపింగ్ పని పూర్తి చేశాను.

- ఇన్కమ్ టాక్స్ సబ్మిషన్ చేయడానికి సరిగ్గా రెండు రోజుల ముందు శ్రీ సార్ స్పీచ్ "రాజద్రోహం" ఆడియో మెసేజ్ ద్వారా హెచ్చరించడంతో నా తప్పులు సరి చేసుకొని పూర్తి ఇన్కమ్ టాక్స్ కట్టడం.
- నా భార్య తన మ్రొక్కు ప్రకారం పారాయణ చేయకుండా చాలా సార్లు వాయిదా వేయడంతో తనకి 22-oct-2023న విపరీతమైన దగ్గు పెట్టడం, ఆమె స్వామికి క్షమాపణలు చెప్పుకుని పారాయణ మొదలు పెట్టీ పెట్టగానే గాఢంగా నిద్ర పట్టటం, క్రమేణా పూర్తి స్వస్థత చేకూరడం జరిగింది.

**గొప్పలు చెప్పే వారికి గుణపాఠాలు నేర్పే సార్:---**


నా పేరు ఉమా మహేష్. మాది అనంతపురం. నేను పోలీస్ డిపార్ట్మెంట్లో హెడ్ కానిస్టేబుల్ గా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్నాను. నేను సద్గురు శ్రీ పెసలసుబ్బరామయ్య మహారాజు గారి జీవిత చరిత్ర టైప్ చేసి ప్రతిరోజు ఒక అధ్యాయాన్ని వాట్సాప్ గ్రూప్ లో పంపుతున్నాను. గ్యాప్ లేకుండా ప్రతిరోజు పంపాలని శ్రద్ధగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


పంపుతున్నాను. ఒకరోజు డ్యూటీ ఒత్తడి వల్ల టైప్ చేసి పోస్ట్ చేయలేకపోయాను. సాయంకాల మవుతోంది. ఎలాగైనా రేపటికి పంపాలి అనుకున్నాను. నాకు ఈవెనింగ్ టైం లో 7pm to 10pm దాకా డ్యూటీ ఉంది. మాకు ట్రాఫిక్ Point లో ఐలాండ్ అను ఒక బాక్స్ ఉంటుంది. అందులో నిల్చుకొని సిగ్నల్స్ ఇస్తుంటాం. ఆ రోజు నేను ఆ ఐలాండ్ లోనే కూర్చొని వాయిస్ టైప్ చేసి పంపాలని నిశ్చయించుకుని సుబ్బరామయ్య సార్ గారి చరిత్ర పుస్తకం తీసుకొని వెళ్లి ఎంత డిస్టర్బ్ అయినా వదలకుండా వాయిస్ టైప్ చేశాను. అటు తర్వాత గర్వంగా ఫీల్ అయ్యాను. ఇక ఉదయాన్నే గ్రూపులన్నిటికీ సెండ్ చేయడానికి ప్రయత్నించాను. ఆ సమయంలో సరిగా ఏదో ఒక ఫోన్ రావడం, ఆ తర్వాత మర్చిపోవడం ఇంట్లో ఏదో ఒక పని చెప్పడం ఇలాగ మూడు రోజులు జరిగిపోయింది. ఎంత ప్రయత్నించినా సెండ్ చేయలేకపోయాను. అప్పుడు అనుకున్నాను నా తప్పును నేను గ్రహించాను. డ్యూటీలో ఉండి కూడా ఈ విధంగా చేశాను కదా నేను గ్రేట్ కదా అనుకున్నాను. సార్ గారు ఈ విధంగా నాకు గుణపాఠం చెప్పారని తెలుసుకొని వెంటనే సుబ్బరామయ్య సార్ గారిని నా పొరపాటును మన్నించమని వేడుకున్నాను. మూడవ రోజు సాయంత్రానికి నాకు టైం కుదిరి సెండ్ చేశాను. 🙏🙏🙏


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నా పేరు అల్లు రెడ్డి. నేను ఒంగోలులో ఉంటున్నాను. ఒంగోలులో వెంకయ్య స్వామి దేవాలయంనకు నేను ఎప్పుడు వెళుతుంటాను. అక్కడ ఒక వ్యక్తి విరుద్ధంగా ప్రవర్తించడంతో అందరూ విసుక్కుంటున్నారు. ఈ విషయాన్ని నేను, మా స్నేహితుడు తలచుకొని బాధపడుతూ ఇంటికెళ్లి పడుకున్నాము. ఆ రాత్రి ఒక కల వచ్చింది. నేను నా మిత్రుడు గొలగమూడి లో శ్రీ పెసల సుబ్బరామయ్య సార్ ఆశ్రమం దగ్గర మెయిన్ రోడ్ లో నిలుచున్నాము. అక్కడ పెద్ద పెద్ద స్టీల్ అక్షరాలతో గొలగమూడి అని కనిపిస్తుంది. ఆ అక్షరాలు మెరుస్తున్నాయి. వెంటనే మా పక్కనే సుబ్బరామయ్య సార్ కనిపించారు. మమ్మల్ని చూసి నవ్వుతున్నాడు. అప్పుడు నేను మా స్నేహితునకు సుబ్బరామయ్య సార్ ని చూపిస్తూ సుబ్బరామయ్య సార్ అంటే వారే అని చూపిస్తున్నాను. వారు తెల్ల పంచ, తెల్ల బనీను వేసుకొని నుదుటిపై మూడు అడ్డ నామాలు పెట్టుకొని మమ్మల్ని చూసి నవ్వుతూ మొదట గుడికి వెళ్ళండి అని చూపిస్తున్నారు.


అసలు విషయం ఏమంటే నేను సుబ్బరామయ్య సార్ ని చూడనైనా లేదు. ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఆ రాత్రి వచ్చిన కలలో కనిపించిన సార్ ఉదయమే అనంతపూర్ మహేష్ గారు పంపిన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శుభోదయం అని సుబ్బరామయ్య సార్ ఫోటో లో ఉన్నారు. నుదుటిన నామాలు తప్ప అలాగే ఉన్న ఫోటో పెట్టడం చూచి ఆశ్చర్యపోయాను.

నాకు సార్ తో ఎలాంటి పరిచయం లేదు. అయినా వారు వారు నాకు దర్శనమిచ్చారంటే గొప్ప మహనీయులు అని నాకు అర్థమైంది.

## సార్ సత్సంగం (భక్తుల డైరీ)


**సాయిశివ డైరీ నుండి:**
3-05-2002 కలలో సద్గురు శ్రీ దర్గా స్వామి ఫోన్లో చెబుతున్నారు. "**అవి ఇవి తినడం మానెయ్యి. రోజు గంటసేపు ప్రదక్షిణలు చెయ్యి. సత్సంగానికి ఇష్టం వచ్చినప్పుడు వెళ్లడం కాదు. కరెక్ట్ గా టైం కి వెళ్ళాలి**" అని. శ్రీ సుబ్బరామయ్య సారు ఆ కలలోనే సత్సంగం చేస్తున్నట్లు కనిపించింది. అదే కలలో తర్వాత ఒక అవధూత స్త్రీ కనిపించారు. వారిని నేను కలలోనే వెంకయ్య స్వామి అని అనుకుంటున్నాను. ఆవిడ మాట కూడా వెంకయ్య స్వామి లాగానే ఉంది. కానీ అసలు స్త్రీని స్వామి అని ఎలా అనుకున్నాను? మరి తెలియదు. అప్పుడు స్వామి చెప్పారు. "**అంతకంతకూ పనిష్మెంట్ పెరుగుతూనే ఉంటాయి కానీ వదిలేది లేదు**" అన్నారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

### 20-06-2001 న సాయి శివకు: ప్రాయశ్చిత్తం ఎలా చేసుకోవాలో సూచిస్తూ

om

గొలగమూడి

20-06-2001

చిరంజీవి G.సాయిశివ గారికి,

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్ధిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.

మనసు స్థిమితంగా పూర్వం వలె లేదని వ్రాశావు. Sunday Holiday కదా ఆ రోజు ఒక్కరోజు ద్రవాహారం మాత్రమే తీసుకొని ఉపవాసముండు. పండ్ల రసం, పాలు తీసుకో. మూడు వేళలా solid food తినవద్దు. అలా ఒకే ఒక్కరోజు చేస్తూ సాయిని ప్రార్ధించు. "తెలియక ఏదైనా పొరపాటు చేసి ఉండవచ్చు. నా ఈ ప్రాయశ్చిత్తమునకు కరుణ చూపి నాకు పూర్వపు స్థిమితమైన మనస్సును ప్రసాదించు ప్రభూ! తమరు నాకు అనుగ్రహించిన పనిని క్షుణ్ణంగా చేసే బుద్ధికుశలత ప్రసాదించు తండ్రీ" అని ప్రార్ధించు. సాయి పరమ దయానిధి. నీ ప్రార్ధనకు తప్పక స్పందించి దయ చూపుతాడు.

శ్రీ సాయికృప కలుగవలెనని ప్రార్ధిస్తూ..



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

పె.సుబ్బరామ్మయ్య

**ఏమీ బెంబేలు పడవద్దు. అంతా సాయి దయ. అంతా మన మంచికే చేస్తారు. కొండంతను గోరంతతో తొలగిస్తారు. ఆ విశ్వాసమే మనలను కాపాడుతుంది.**

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## 3.13) 02-11-2002 న: అధర్మ-తలంపులు, కన్నీటి ప్రార్థన

గొలగమూడి, 02-11-2001

Dear Sir,


శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్ధన. **దాపరికంలేని నీ లెటర్ చూచి చాలా సంతోషించాను.** ఒక అమ్మాయికి మనసులో చోటివ్వడం ఎంతో అధర్మం కదా! మనకు ఏది శ్రేయస్సో సాయికి తెలుసు. కనుక వారు ప్రసాదించిన అమ్మాయిని స్వీకరించాలి. అంతేగాని ఆ అమ్మాయి తలంపులన్నీ అధర్మమని బాగా చింతించి మనసు నుంచి దూరం చేయాలి. మన అక్క, చెల్లెండ్రను గూర్చి ఎవరైనా ఇతరులు అలా యోచిస్తుంటే మనం సహించగలమా అనేది ఆలోచించు. గనుక అట్టి ఆలోచనలు ఎంత అధర్మమైనవో తెలిసి అట్టి అధర్మకార్యం ద్వారా మనమే మన భవిష్యత్ జన్మలను పాడుచేసుకుంటున్నామనే నిశ్చయానికి వస్తే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అలాంటి తలంపులు పోతాయి. అప్పటికీ పోకుంటే ప్రాయశ్చిత్తాలు, తీవ్ర ప్రాయశ్చిత్తాలు self imposed punishments just like Vivekananda చేసుకోవాలి. నీకు తోచిన మరొక మార్గం యోచించు.

T.V. లో sex విషయాలు చూడడం మానసిక బలహీనత - అది వివాహం కాగానే పోదు. భార్య ఉన్నా మరొక విధంగా ఆ బలహీనత పనిచేస్తుంది. **భగవంతుడు సృష్టి కొరకు పెట్టిన ఈ లైంగిక సంబంధాన్ని దుర్వినియోగం చేస్తే ఎంత నష్టపోతామో వ్రాయలేను. మానసిక, శారీరక శక్తులన్నీ ధ్వంసమౌతాయి**. Explode అయిన టపాకాయ నుండి బయల్పడిన కాగితం ముక్కలాగా తయారవుతాము. **మన వీర్యమే మన మేధస్సు అవుతుంది**. వీర్యం పోయినట్లు భౌతికంగా తెలియదు. అది ఇలాంటి తలంపులతో వీర్యం నష్టపరుచుకున్నామంటే మన భవిష్యత్తు ఎంతో దారుణంగా ఉంటుంది. ఇలాంటి తలంపులకు కారణం

**(1) దుష్ట సాంగత్యం - మనుషులు గాని, పుస్తకాలుగాని అలాంటి సాంగత్యం అయి వుంటుంది.**

**(2) రెండవ కారణం మనం తినే ఆహారం. ఆహారం కూడా కామ వాసనలు రేకెత్తిస్తుంది. ఏ ఆహారం తింటే ఇలాంటి తలంపులు వస్తున్నాయో నీవే గమనించి అలాంటి ఆహారం వర్జించు.**


**హృదయపూర్వకంగా ఈ sex బలహీనతనుండి బయటపడకుంటే ఈ బలహీనత మన సర్వస్వాన్నీ హరిస్తుంది**. ఇది మనలోని దొంగ అని చెప్పారు బాబా. ఈ దొంగ పెండ్లితో సమసిపోదు. మరొక విధంగా పనిచేస్తుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గనుక **వివేక, విచార, వైరాగ్యాలతో ధర్మమనే వెలుగులో దాన్ని హరింప చేయాలి. జాగ్రత్త! శ్రీ మాష్టారికి నీ బలహీనత చెప్పి దాన్ని తొలగించమని కన్నీటితో ప్రార్ధించు. ఇంతకంటే మరొక మంచి మార్గం లేదని నా అభిప్రాయం**. మరలా లెటర్ వ్రాయి. శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్ధిస్తూ

మీ పెసల సుబ్బరామయ్య

## 07-11-2001 న: ఆలోచన–ఆనందమయ జీవితం–ధర్మమే భగవంతుడు

గొలగమూడి, 07-11-2001

డియర్ సర్,

కాలాన్ని బట్టి ధర్మాలు మారుతాయి. ఆ రోజులలో బ్రహ్మచారి ధర్మాలు అలా ఉండేవి. ఈ రోజులలో అందరూ అలా నడచుకోవటం కుదరదు. గురువు చెంత వేదాధ్యయనం చేయడం, సమావర్త హోమం చేయడం ఈ రోజులలో అందరికీ సాధ్యం కాదు. కానీ ప్రతివారు ధర్మబద్ధంగా నడచుకోవడం అనే ధర్మం ఆదరణపూర్వకంగా ఆచరించినట్లయితే వారి జీవితాలు ఎంతో ఆనందంగా ఉంటాయి.


**మన ఆలోచనలు, పనులు, మాటలు అనుక్షణం భగవంతుడు సాక్షీభూతుడుగా రికార్డు చేస్తున్నాడనే సత్యాన్ని సంపూర్ణంగా నమ్మి**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**నడుచుకోవాలి**. ఆ అమ్మాయి విషయంలో నీవు తప్పుగా భావన చేసివుంటే ఆ తప్పును క్షమించమని బాబాను ప్రార్ధించు. నీవు చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా వరుసగా రెండుపూటలు భోజనం చేయకుండా ప్రార్ధనలో ఉండు. ఆ కరుణామయుడు క్షమిస్తాడు. ఆమెకు నిజంగా వివాహమైనదని ఈ పాటికి తెలిసిపోయి ఉంటుంది కదా? **ఆనందమయమైన జీవితం కావాలని కోరుకోవడంతో సరిపోదు. మానసికంగానూ, క్రియారూపంలోనూ, వాచకరూపంలోనూ ధర్మ బద్ధంగా అనుక్షణం జీవించడం అలవాటు చేసుకోవాలి. ఆమె మన చెల్లెలే అయివుంటే మరొకరు నీలాగ ప్రవర్తిస్తే నీకెలా ఉంటుందో ఆలోచించు.** గనుక **మరలా అలాంటి పొరపాటు చేయనని బాబాకు చెప్పుకో. మరొకసారి పొరపాటు పడకుండా నడచుకో. ధర్మమే జగతికి మూలం. ధర్మమే భగవంతుడు.**

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## గొర్తి రవికి: మితాహారం చేయటం, అసూయాది దుర్గుణాల నుండి బయట పడే సూచనలు

Dear Ravi,


నీ పేరు G.V.R.M.S.Subrahmanyam అయితే రవి అని ఎందుకు పిలుస్తున్నారు? కవరు పై అడ్రసు చూచి ఎవరో క్రొత్తవారనుకున్నాను.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రీ స్వామి వారి చరిత్రలో what do you mean by negligence of duty? అని శ్రీ స్వామివారు ఒకరిని మందలిస్తారు. అది మనందరికీ మందలింపే. **మన duty చదువు. దానిని పాడు చేసేవే ఈ చాపల్యాలు. విద్యార్థి లక్షణాలు మరలా గుర్తు తెచ్చుకో.**

**మితాహారం; జీర్ణవస్త్రం; కాకదృష్టి; బకధ్యానం**

**మితాహారమంటే భగవద్గీతలో యుక్తాహార విహారస్య అన్నారు. బిసికెట్లు, టీలు ఎలాగంటే అలా తిని, త్రాగితే ఇంద్రియములలో చరించిన వాళ్ళమయి మన బుద్ధి హరించబడుతుంది. బుద్ధి హరించాక మనం మన duty (చదువు) neglect చేస్తాము.** చదివినట్లే ఉంటాము. చదువుతాము. **కానీ నిష్ప్రయోజనమై పోయి నూటికి నూరు మార్కుల నుండి 40 మార్కులకు దిగజారుతాము.** ఎవరికి వారే బుద్ధి తెచ్చుకుని ఇంద్రియ నిగ్రహము, చాపల్యములు చంపుకోవడము చేయాలి గాని శ్రీ స్వామివారు ఏమి చేస్తారు. ఏమీ చేయరు. **నరసమ్మ, వక్కెమ్మ, రోసిరెడ్డికి చేశారే అంటే వారి త్యాగము, పట్టుదల వైరాగ్యము మనకున్నాయా? వారిది ఎన్నో జన్మల సాధనో గదా. మనం కూడా ఈ జన్మలో వైరాగ్యము,** చాపల్యములు **నిగ్రహించుట మొ|| సుగుణములు అలవరచుకోకుంటే ఏ భగవంతుడు మనలను రక్షించరు.** వక్కెమ్మ, నరసమ్మల వంటి త్యాగముందా మనకు?

ఇతరుల గొప్పకు సంతోషించాలి. మనకు అది లేదే మనకు అని బాధపడకూడదు. **అసూయాది దుర్గుణాల నుండి విడిబడే తీవ్ర ప్రయత్నం చేయాలి. అలాంటి భావాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. Each is great**



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

**in its own place అన్నారు. భగవంతుడు మనలను ఏ విధంగా ఉంచితే అలా సంతోషంగా మన డ్యూటీ అంతా వారి సేవేనని ఆత్మ పూర్వకంగా విశ్వసిస్తే అలా చేస్తే అన్నీ వారే చూచుకుంటారు. ప్రెసిడెంట్ of ఇండియా – పాకీ పనివాడు ఇద్దరూ ఒక్కటే.**

************ సద్గురు దేవా శరణం శరణం ************

## 24-11-2003 న సాయి కి: శరణాగతి తర్వాత దిగ జారి అసక్తులవటం ఎందుకు జరుగుతుంది?

గొలగమూడి, 24-11-03

Dear Sai,

1. **Mental గా enlightenment – శరణాగతి, తర్వాత దిగ జారి ఆసక్తులవటం ఎందుకు జరుగుతుంది** ?


**శరణాగతి అనేది ఒక రోజు చేసి తరువాత free గా ఉండటం కాదు. జీవితాంతం శరణాగతిలోనే ఉండాలి**. ఈ నాటి mental enlightenment అది ఈ జన్మలో సాధించినది కాదు. అది పూర్వ జన్మ సాధనా ఫలితం. ఈ జన్మలో శరణాగతి పోగొట్టుకుని మానసికమైన చంచలత్వం వస్తుంది. దాంతో సత్, అసత్ గుర్తించే శక్తి పోయి, సద్గురువును వదిలి, (పైగా) తానే సద్గురువును అడ్డం పెట్టుకుని తానే ప్రజల బాధలు తీరుస్తున్నట్లు నటిస్తుంటారు. దాంతో మరల జిడ్డు అంటుకోసాగుతుంది. దిగజారి పోతాడు. తన డౌన్ ఫాల్ తను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

గుర్తించ లేడు ఎందుకని? తనను ఆశ్రయించిన వారి పొగడ్తలతో కళ్ళు మూసుకుపోతాయి. చివరకు చిప్ప చేతికి వస్తుంది. ఎంత enlightenment వచ్చినా తన గురువును వదలటంలోనే తన డౌన్ ఫాల్ మొదలైందని గుర్తించలేడు.

2. **ఇంద్రియ చాపల్యాలకు లొంగక ఆచరించేదేలా? లొంగితే ఏమి**?


భగవద్గీతలో చెబుతాడు – ఇంద్రియ లోలత్వం ద్వారా మానవుని ప్రజ్ఞ హరించి పోతుంది – గాలి వలన పడవ వేగం నశించినట్లు అంటారు. **(ప్రజ్ఞ అంటే మానసిక, శారీరిక సామర్ధ్యాలు అని అర్ధం.) అవి పోయాక ఇక మనం ఎందుకూ పనికిరాము.** మనలో భల్లూకపు పట్టుదల వుండాలి. **ఈ పట్టుదల సడలకుండా వుండాలంటే నిత్యం సద్గురువు మనకు చేసిన సహాయాలు, ఇచ్చిన అనుభవాలు తలచుకుని పులకించి పోవాలి. పూజలో గగుర్పాటు రావాలి. నిత్యం గగుర్పాటు వచ్చే విధంగా మన అనుభవాలు మననం చేస్తుండటమే గొప్ప పూజ. ఆ కాలమే సద్గురువుకు అర్పించిన ఉత్తమోత్తమ పుష్పం. అప్పుడు ఇంద్రియ చాపల్యాలకు ఎందుకు లొంగకూడదో, భల్లూకపు పట్టుదల ఎందుకు అవసరమో తెలిసి వచ్చి ముందుకే వెళతాం కానీ వెనుకంజ ఉండదు. మనకిచ్చిన ఒక్క అనుభవాన్ని కూడా స్మరించని పూజ పూజే కాదు. అది యాంత్రికము లాంఛన ప్రాయమైనది**. అనుభవాలు రాని వాళ్ళ సంగతి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అలా ఉంచాలి. వాళ్ళు ఇతరుల కిచ్చిన అనుభవాలు స్మరిస్తారు. స్మరించాలి. **లేకుంటే అంతా wasteful thing.**

**3. మొదట రావలిసిన పరిణితి విశ్వాసమేనా? దానికి మార్గమేది?**

**మొదట రావలిసిన పరిణితి విశ్వాసమే : దానికి మార్గమేది ? i) పుణ్యం ii) నియమపాలన. విశ్వాసం కలిగాక అది బాగా పెరిగి మహావృక్ష మవ్వాలంటే– మనకు సద్గురువు చేసిన మహోపకారాలను లోతుగా మననం చేస్తూ గగుర్పాటు చెందుతుండటమే. అలా చేస్తే మన విశ్వాసం సడలదు. అంతేకాక చక్కగా పెరుగుతుంది.**

**4. ఆహార నియమం ఎప్పుడూ అవసరమేనా?**

ఆహార నియమం ఎప్పుడూ అవసరమే. కారుకు పెట్రోలు బదులు క్రూడాయిలు కిరోసిన్ పోసి నడిపితే ఏమౌతుంది? కారు నడుస్తుంది. కానీ ఇంజన్ చాలా త్వరగా చెడి పోతుంది. Irreparable అవుతుంది. **దైవం వచ్చి ఆహార నియమం చెప్పనక్కరలేదు. మన శరీరం ఏది తింటే సరిగా పని చేస్తుందో మనమే తెలుసుకోగలం. ఇంద్రియ చాపల్యాలకు లొంగకుండా భల్లూకపు పట్టుదలతో సాగటమే.** బోంబే రైల్వే స్టేషన్ లో కిరోసిన్ స్టవ్ పెట్టి 2 kg బియ్యం అన్నం వండాను. అంతా సద్గురువుచే చేయబడింది.

**మొదట మనలో పట్టుదల ఉండాలి. భల్లూకపు పట్టుదల.**

ఆశీస్సులతో పె. సు.


*********** సద్గురు దేవా శరణం శరణం ***********


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## సార్ సత్సంగం


--- పని విషయంలోనే కాదు ఎవడైనా మనకు అపకారం చేసే వాడి విషయంలో కూడా మనం అట్లానే తలంచవలెను. ఋణానుబంధం వలన అట్లా అపకారం చేస్తున్నాడు ఇప్పుడు అతనికి పుట్టిన బుద్ధులు కావు అవి. మన పూర్వజన్మ కర్మలే అతని చేత అపకారం చేయిస్తున్నాయి అని మనం గుర్తిస్తూ, నిరంతరం ఆయనే స్మరిస్తూ ఆయన యొక్క అంతర్యామిత్వాన్ని గుర్తిస్తూ ఉంటే మన అహంకారం అహంకారం తగ్గుతుంది. ఈ అహంకారం తగ్గినప్పుడు ఆయన మనకు మనసుని కుదుటపరుస్తాడు. అహంకారం చావనిదే మాత్రం మనసు కుదుటపరచడు. కుదుట పడదు అసలు. నువ్వు ఊరికినే చేసుకుంటూ ఉండాల్సిందే! భరద్వాజ మాస్టర్ చెప్తాడు- నువ్వు ఎన్ని రోజులు పూజలు చేసినా వ్రతాలు చేసినా, "రామ రామ కృష్ణ కృష్ణ", "ఓం నారాయణ ఆదినారాయణ" అని చెప్పినా నీ మనసు కుదుట పడదు అని తీర్పు చెప్పేసినాడు ఆయన. చేస్తూ ఉంటే ఈ జన్మంతా, రాబోయే జన్మల్లో చేస్తూ ఉంటే ఏమీ కుదుటపడదు ఇంకా రవ్వంత పెద్దవి కలుస్తూ ఉంటాయి. ఏమిటవి? ఋణాను బంధాలు. అయితే ఎప్పుడయ్యా? అవగాహనతో చేస్తూ ఉంటే అప్పుడు మాత్రం ఏదైనా వస్తుందంట! అవగాహన ముఖ్యము, అవగాహన ముఖ్యము ఏమిటి అవగాహన? మనకు జరిగే అనుభవాలన్నీ ఋణానుబంధం అనుసరించే జరుగుతున్నాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


ఆయన జరిపిస్తున్నాడు. అది అవగాహన. ఆ అవగాహన ఉండే వాడికి ఎప్పుడైనా గాని వంద పాలు చేస్తే ఒక్క పాలైన గాని వస్తది! అసలు అది కూడా రాకుండా "ఓం నారాయణ ఆదినారాయణ" అనుకుంటూ ఉంటే బయటికి వచ్చి తగువులు పెట్టుకుంటూ ఉంటే వీడికి కొత్తవి పెరుగుతున్నాయి ఎక్కువగా! పాతవి పోవాల్సింది కొత్తవి ఎక్కువ వస్తున్నాయి. ఏం ప్రయోజనం? కనుక అవగాహనని పెంచుకో. అవగాహనని పెంచుకో, అవగాహనను పెంచుకుంటే నీకేమైనా వస్తది. అవగాహన ఏమిటంటే అంతా ఆయనే చేస్తున్నాడు. మనకు అహంకారం ఉండటం అనేది చాలా తప్పు. చేసేది ఆయన! అందుకే రమణ మహర్షి ఆ మాట అన్నారు: ఎవరెన్ని చెప్పినా, జరిగేది జరగక మానదు. ఎవరు అడ్డాలు పెట్టినా అది జరిగే తీరుతుంది. చెయ్యాలా ఇది నెట్టాలా అని వెయ్యి మంది కాదు లక్ష మంది వచ్చినా కానీ అది జరగదు. కనుక మన అనుభవాలన్నిటినీ పరామర్శించుకోవాలంట! వెనక్కి తిరిగి చూసుకోవాలి అంట! జరగాల్సింది జరగద్దిలే అని చెప్పి మనల్ని గమ్మున ఉండమనరు. నువ్వు చేయాల్సినటువంటి ప్రయత్నం, నువ్వు చేయాల్సినటు వంటి కర్మ కొంత ఉంటుంది. ఆ కర్మ చేసి తీరాల నువ్వు! కర్మ చేయకుండా నువ్వు అట్లనే దాటేస్తే, ఇది మళ్ళా వచ్చే జన్మకు ఉంటుందంట. నువ్వు చేయాల్సిన కర్మ నువ్వు చేయకుండా ఇట్టనే ఉంటే ఆ కర్మ వచ్చే జన్మకైనా మరలా చేయాల్సి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


ఉంటుంది. కాబట్టి నీ ప్రయత్నాలన్నీ పూర్తిగా చెయ్! ఎన్ని విధాల ప్రయత్నాలు ఉంటే అన్ని విధాలా చేయాలి. ఫలితం మన చేతిలో లేదు. ఆయన ఇష్టం! కాలేదే, ఇది కాలేదే, వెంకయ్య స్వామి ఇది కాలేదే ఎందుకు మొక్కోవటం వెంకయ్య స్వామికి? నన్ను అడిగితే ఒక స్థితిలో ఏమీ మొక్కుకోబళ్లా! పోనీవయ్యా, పోతే పోతుంది వస్తే వస్తుంది అని ఉండటమే. కానీ ఒక్కొక్కప్పుడు చాలా క్లిష్టమైన పరిస్థితులు వస్తయి. వచ్చినప్పుడు మొక్కుకో! తప్పేమిలా! కానీ ఆయన చేసినాడని కొనా వరకు గుర్తుపెట్టుకో! నీ వల్ల కాలేదు అది, ఆయన వల్లనే అయింది అనేది గుర్తుపెట్టుకో. అనుభవించిన తర్వాత, ఆ మొక్కుబడి తీర్చేసిన తర్వాత ఇక ఆయన్ని తలచరు. అది వచ్చిన ఇబ్బంది అంతా. అనుభవం వచ్చింది. రోగం వచ్చింది. రోగం నుండి రక్షించినాడు ఆయనేను అని చెబుతాడు. ఇక మరల మాత్రం ఆయన మాటే అనుకోడు. అదేమీ అంటే నాకేమీ తెలియలేదు అంటాడు. అది ఆ తెలియలేదు అనేకాడికి తెలుసుకొనేదానికి అవగాహన పెంచుకో! అవగాహన పెంచుకోవాలి అంటే సాయిలీలామృతం చదువు, ప్రబోధామృతం చదువు. ఊరికినే గడగడ గడ అని చదివేసేది కాదు. గడగడా అని చదివితే ప్రయోజనం లే! విడమరుచుకుని ఈరోజు ఏమి చదివినాము అని మరలా మనసుకు తెచ్చుకో! అలా చేస్తూ ఉంటే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అవగాహన పెరుగుతుంది. అవగాహన పెరిగినప్పుడు మనం చేసేటటువంటిది బాగా తగ్గిపోద్ది. నేను చేస్తున్నా అనే భావం తగ్గిపోద్ది.
శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి మహారాజ్ కీ జై!
గురుదేవ దత్త!!

## మహాత్ముల వాక్యాలు


“మనకు స్నేహితులు, మనకు స్నేహితులు, శత్రువులు అయిన వారందరూ స్వతంత్రం లేని దాని సహస్రాంశ భాగాలు; వారు స్వతంత్రించి మన దగ్గర వుండటంగాని, వుండలేక పోవటంగాని చెయ్యలేదు. కానీ వీరందరూ ఎందులో భాగమో దాని సాంగత్యం, రక్షణ మనం గుర్తిస్తే సంతోషం రూపంగా, గుర్తించకపోతే మనకు తెలియకుండా దిగులు, దుఃఖం, భయాల రూపాల్లో మనల్ని కాపాడుతూనే వుంటాయి. అంటే మనం ఎట్లాగయినా సర్వమూ ఒక్కడే, భగవంతుడే బంధువు, అండ అని గమనించేట్లు చేస్తాయి. మానవుడు తెలుసుకోకపోవడమే ఆ శక్తి మరింతగా తెలియచెప్పాల్సి వచ్చేట్లు చేసేది. అదే మానవుడి కష్ట గాధల్లోని నిగూడార్థం. అందుకని ఆ సూఫీలు సర్వమూ ఒక్కడై నిండియున్న దాన్ని మరచి ఎవరి సాంగత్యాన్ని, ఏ వస్తువును కోరినా పాపం కిందే లెక్క కడతారు. దానికి పశ్చాత్తాపం చెందుతారు. వారి నిర్వచనంలో పశ్చాత్తాపం అంటే మళ్ళీ తిరిగి ఆ తప్పుభావం రాన్విపకపోవటమే. అంతేకాని ఆ తప్పును తలచుకొని,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

తలచుకొని కుమలటం కాదు; దాన్ని మరచి మరికొన్ని తప్పులు చేయటమూ కాదు. ఈ ద్వంద్వ భావాన్ని వ్యతిరేకించే ""అన్నీ ఒక్కడే" నన్న భావాన్ని స్మరిస్తూ, అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తూ, దానికి ఒక చైతన్యం, వ్యక్తిత్వం ఉన్నట్లు భావించటమే జపధ్యానాలలోని సారం అనిపిస్తుంది. ఇదీ పశ్చాత్తాపం అంటే"

శ్రీ భరద్వాజ మాస్టర్ రచించిన ధ్యానయోగ సర్వస్వము నుండి



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**